క్లుప్తంగా

ఎస్‌ఐకు సన్మానం



ఎస్‌ఐతో ఉత్సవ కమిటీ సభ్యులు

ధారూరు: మండల కేంద్రంలో గణేశ్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా కొనసాగడానికి సహకరించిన ఎస్‌ఐ వేణుగోపాల్‌గౌడ్‌ను ఆదివారం గణేశ్ ఉత్సవ కమిటీ శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లింగనపల్లి అశోక్‌ముదిరాజ్, సభ్యులు రాఘవేందర్, సుధాకర్, రవీందర్‌గౌడ్, మహేశ్, వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక కుంకుమార్చన



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీలో ఆదివారం వినాయక మంటపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి వినాయకుడి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో పలువురు మహిళలు, మండప ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా వాహనాల ఢీ.. పలువురికి గాయాలు



దెబ్బతిన్న కారు

పరిగి: ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొనడంతో ముగ్గురికి స్వల్ప గాయాలైన ఘటన పట్టణ కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని సబ్‌స్టేషన్ సమీపంలో హైదరాబాద్ నుంచి పరిగి వైపు వస్తున్న ఆటో.. పరిగి వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఉన్న ముగ్గురికి గాయాలు కాగా, కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. గాయపడినవారిని పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా గట్టుపల్లి ఉత్సవాలు



ప్రార్థనలు చేస్తున్న మత పెద్దలు

పూడూరు: మండలంలోని గట్టుపల్లి శిలువకొండ ఉత్సవాలు ఫాదర్ ఆంటోని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్తుతి ఆరాధన, దివ్యబలిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని భక్తులే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నుంచి కాపాడండి



గ్రామంలోని ఓ వీధిలో కుక్కలు

దౌల్తాబాద్: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకు అధికమవుతుంది. గుంపులుగుంపులుగా సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లపై వెళ్తున్న వాహనదారుల వెంటపడుతుండటంతో ప్రమాదాలకు గురువుతున్నారు. పలువురు కుక్క కాటుకు ఆస్పత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. గ్రామంలో ప్రతి వీధిలో కుక్కలు సంచరించడంతో రాత్రి సమయంలో బయటకు వెళ్లడానికి గ్రామస్తులు జంకుతున్నారు. విద్యార్థులు భయం భయంగా పాఠశాలకు వెళ్తున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కలను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు.

ఇన్‌చార్జిల పాలన ఇంకెనాళ్లు?

ఇన్‌చార్జిల పాలన ఇంకెంత కాలమంటూ గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ మండల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అడపాదడపా ఇన్‌చార్జిలు వచ్చిపోతున్నా వినతులు తీసుకోవడమే కాని పరిష్కారం మాత్రం శూన్యమని వాపోతున్నారు.

- చుట్టం చూపుగా వచ్చిపోతున్న అధికారులు
- రెగ్యులర్ ఉద్యోగులు లేక అవస్థలు
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు



పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పెద్దేముల్: ప్రభుత్వాలు– పాలకులు మారినా.. అధికారుల సమస్యలు మాత్రం తీరడం లేదు. అంతా ఇన్‌చార్జి అధికారుల పాలనలో కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఓ అధికారికి రెండు నుంచి మూడు మండలాలు బాధ్యతలు ఉండటంతో వారు ఎటు న్యాయం చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో గతంలో పని చేసిన ఎంపీడీఓ హరీశ్‌కుమార్ (టీఎస్‌టీఆర్‌డీ) ట్రెనింగ్ సెంటర్‌కు బదిలీపై వెళ్లడంతో అప్పటి నుంచి సూపరింటెండెంట్ జర్నప్ప ఇన్‌చార్జి ఎంపీడీఓగా కొనసాగుతున్నారు. మండల వ్యవసాయ అధికారి నజీరొద్దీన్ ఆలేర్ జనగాం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తాండూరు ఏఓ కుమురయ్యకు ఇన్‌చార్జి ఇచ్చారు. ఆయన ఇంతవరకు మండలానికి వచ్చిన దాఖలాలు లేవని, ఏదైనా అవసరం ఉంటే తాండూరు వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి పనులు చేసుకుంటున్నామని ఆయా గ్రామాల రైతులు చెబుతున్నారు. పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ బుచ్చిబాబును ఉన్నతాధికారులు జిల్లా కార్యాలయానికి బదిలీ చేశారు. వారి స్థానంలో కొత్త డాక్టర్ లేకపోవడంతో అదే ఆస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్ ప్రమోద్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పి కొనసాగిస్తున్నారు. అలాగే, పశువైద్యాధికారి డాక్టర్ వెంకటపతి రాజును జోగులాంబ జిల్లా గద్వాల్‌కు బదిలీ చేశారు. అతని స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. పూడూర్ మండల పశువైద్యాధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

సుమారు 45 రోజులు అయినా ఇంతవరకు డాక్టర్ సుర్జాయిత్ రాలేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. మూగ జీవాలకు మందులు అందక నాటు వైద్యం చేయించుకుంటున్నామని రైతులు మండిపడుతున్నారు. ముఖ్యంగా మండల విద్యాధికారి వెంకటయ్యకు తాండూరు, పెద్దేముల్‌తో పాటు మరో రెండు మండలాలకు ఇన్‌చార్జి ఉండటంతో వారు ఎటు న్యాయం చేయలేక పోతున్నారని విమర్శలు వస్తున్నాయి. దానికి తోడు పెద్దేముల్ బీసీ హాస్టల్‌తో పాటు పలు కార్యాలయాల్లో అధికారులు ఇన్‌చార్జిలతో కొనసాగుతున్నారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిల్లో అధికారులు లేక పాలన కుంటుపడుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత వారం రోజుల క్రితం భారీ వర్షాలకు పంటలు పాడై రైతులు లబోదిబోమంటున్న వ్యవసాయ అధికారులు తమ గోడు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇన్‌చార్జిలను తొలగించి పర్మినెంట్ అధికారులను నియమించాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.



ఇన్‌చార్జి కొనసాగుతున్న మండల వనరుల కేంద్రం



ఇన్‌చార్జీలతో కొనసాగుతున్న ఏఓ కార్యాలయం

ఆధ్యాత్మిక జీవనంతో ప్రశాంతత

ఆధ్యాత్మికతవేత్త, వక్త భాస్కరయోగి

పరిగి: ఆధ్యాత్మిక జీవనం ఎంతో గొప్పదని ఆధ్యాత్మికతవేత్త , వక్త భాస్కరయోగి పేర్కొన్నారు. శ్రావణ మాస మండల దీక్ష ముగింపు సందర్భంగా లొంక క్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ పరంపరలో ఆధ్యాత్మిక జీవనానికి ఉన్న ప్రత్యేకత భగవంతుడిని ప్రకృతిని జీవుడిన్ని సరైన మార్గంలో నడిపించేందుకు పని చేస్తుందన్నారు. డబ్బులు, వినోదం ఇతర కార్యక్రమాల్లో మునిగిపోయిన మనుషులు అసలైన సత్యాన్ని విస్మరించి జీవితమంతా దుఃఖంతో బాధపడుతున్నారని తెలిపారు. రోజువారి జీవితంలో ఆధ్యాత్మికతను అవలంబిస్తే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాండురంగ ఆశ్రమం సత్యనారాయణశర్మ, నర్సిరెడ్డి, జంగయ్య, రమేష్, అనంతయ్య, పాండు, చుక్కయ్య, భక్తులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కరయోగి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

దుద్యాల్: మండలంలోని హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985–1986 పదోవ తరగతి విద్యార్థులు 38 సంవత్సరాల తరువాత ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. వీరిలో కొందరు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు చేస్తున్నారు. మరికొందరు వ్యాపార రంగాల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. మరి కొందరు వ్యవసాయ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళానికి అప్పటి ఉపాధ్యాయులు రఘుపతిరెడ్డి, రాంరెడ్డి, బాబుసింగ్, జగదీశ్‌కుమార్‌గౌడ్ హాజరై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉస్మాన్, కృష్ణ, బాలకృష్ణారెడ్డి, శేఖర్, సులేమాన్, వీరేశం, గిరిజ, సునిత, రజిని, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రామస్వామి తదితరులు

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి

మొయినాబాద్: పేదల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం చేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కె రామస్వామి పేర్కొన్నారు. ఈ నెల 23, 24న తుక్కుగూడలో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆదివారం మొయినాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై తమ సంఘం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, దర్శన్, యాదయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రశీదు తప్పనిసరి

17న రచ్చబండ వినాయకుని లడ్డూ వేలం

చేవెళ్ల: మండల కేంద్రంలోని మంగళవారం నిర్వహించనున్న రచ్చబండ వినాయకుడి వేలంలో పాల్గొనే వారు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది నుంచి కొత్తగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు నిర్ణయించిన విధంగా ఈ నెల 17వ తేదీన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఆరోజు రాత్రి జరిగే ఈ వేలానికి ఉన్న ప్రత్యేకత తెలిసిందే. ఈ లడ్డూ వేలం పాట ఒక్కోసారి రాష్ట్ర, జిల్లాస్థాయిలో రికార్డులో పలికింది. ఉత్సవ కమిటీ సభ్యులు వేలం పాటలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుగానే వేలం పాటలో పాల్గొనే భక్తులు డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. వేలం పాటలో పాల్గొనే భక్తులు ముందుగానే ఉత్సవ కమిటీ నుంచి డిపాజిట్ రశీదును పొంది పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. డిపాజిట్ చేసిన రూ. 5వేలు కూడా తిరిగి చెల్లించరని నిర్వాహకులు పేర్కొన్నారు.

బాలికలు తైక్వాండో విద్యలో రాణించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నపరిమళ్



గెలుపొందిన విద్యార్థులతో స్వప్న, తదితరులు

తాండూరు: బాలికలు తైక్వాండో ఆత్మరక్షణ విద్యలో రాణించాలని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపరిమళ్ అన్నారు. ఇటీవల జాతీయ, జిల్లా, రాష్ట్రస్థాయిలో తైక్వాండో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తాండూరు పట్టణానికి చెందిన తైక్వాండో శిక్షకులు మాస్టర్ రవి ఆధ్వర్యంలో బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. తాండూరు నియోజకవర్గానికి చెందిన ఝర్ఖండ్‌లో జరిగిన తైక్వాండో జాతీయస్థాయి పోటీలో మహాలక్ష్మి, అనంతలక్ష్మిలు బంగారు పతకాలు సాధించారు. తాండూరు పట్టణానికి చెందిన రేవతి, నందిక రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలను సాధించారు. ఈ పోటీల్లో పతకాలను సాధించిన బాలికలను మున్సిపల్ చైర్‌పర్సన్ అభినందించారు.

బీజేపీని మరింత బలోపేతం చేయండి

మంచాల: బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దన్నె బాషయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని లోయపల్లి గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగయ్యగౌడ్, జిల్లా నాయకుడు కొండల్, రాజు, శ్రీశైలం పాల్గొన్నారు.



అనంతగిరి: నిమజ్జనంలో పాల్గొన్న సదానందరెడ్డి, నవీన్‌కుమార్ తదితరులు



అనంతగిరి: ధన్నారంలో..



దోమ : గొన్యనాయక్ తండాలో..



పరిగి: చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయుడు ఉస్మాన్‌అలీ



పెద్దేముల్‌లో వినాయకుడి శోభాయాత్ర



కొడంగల్ రూరల్: పూజలో పాల్గొన్న నాయకులు



దుద్యాల్: అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



మర్పల్లి: దార్గులపల్లిలో..



దారూరు: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



మోమిన్‌పేట: లడ్డూ ప్రసాదంతో అబ్దుల్ సల్మాన్



మర్పల్లి: పట్లూర్‌లో..



కుల్కచర్ల: కామునిపల్లి గ్రామంలో..

పూజలు.. నిమజ్జనాలు

జిల్లా వ్యాప్తంగా గణేశ్ ఉత్సవాలు అంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పలుచోట్ల గణనాథులు పూజలు అందుకుంటుండగా .. కొన్నిచోట్ల శోభాయాత్రలు నిర్వహిస్తూ యువత నృత్యాలు, కోలాటాలతో ఊరేగింపుగా వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్నారు. లడ్డూ వేలం పాటలు, భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు అందజేస్తూ.. పోలీసుల బందోబస్తు మధ్య ప్రశాంతం నిమజ్జనాలు చేస్తున్నారు.



ధారూరు: ఎబ్బనూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



మోమిన్‌పేటలో వివిధ వేషధారణలో...



మోమిన్‌పేట: భక్తులకు అన్నదానం



మోమిన్‌పేట: మహిళ భక్తుల కోలాటం



అనంతగిరి: ఎన్నెపల్లిలో..



బంట్వారం: కోట్‌పల్లి మండల కేంద్రంలో లడ్డూను దక్కించుకున్న నక్కల బందెయ్య



పూడూరు: ఎన్కేపల్లిలో..